క్లుప్తంగా

జాగ్రత్తలతో విద్యుత్ ప్రమాదాల నివారణ



నర్సంపేట : సరైన జాగ్రత్తలు తీసుకుంటే విద్యుత్ ప్రమాదాలను నివారించొచ్చని ఆ శాఖ సూపరింటెండింగ్ ఇంజినీర్ గౌతంరెడ్డి, జిల్లా టీబీ ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ అధికారి డాక్టర్ ఆచార్య తెలిపారు. విద్యుత్ భద్రతా వారోత్స వాల సందర్భంగా నర్సంపేట మండలంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో బుధ వారం నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడరు. విద్యుత్ పునరుద్ధణ, మరమ్మ తుల సందర్భంగా సిబ్బంది జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు. విద్యుత్ వినియోగ దారులు భద్రతపై అవగాహన పెంచు కోవాలని కోరారు. అనంతరం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వరంగల్ సెఫ్టీ ఆఫీసర్ ఆనందం, డీఈ తిరుపతి, తదిత రులు పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రిక అందజేత



ఖానాపురం : మండలంలోని బుధరావుపేట వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 14 నుంచి నిర్వహించనున్న 12వ పుష్కర బ్రహ్మో త్సవాలకు హాజరు కావాలని కోరుతూ ఆలయ కమిటీ బాధ్యులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి బుధవారం ఆహ్వాన పత్రిక అం దజేశారు. అనంతరం ఆలయ కమిటీ బాధ్యు లు మాట్లాడారు. పుష్కర బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయం ఎదుట ఏర్పాటు చేస్తున్న ఆర్చీ ప్రారంభిం చాలని, బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని ఎమ్మె ల్యేను కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు చెడిపాక ఉపేందర్, బిక్కి మురళీ, గిరగాని నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో చేర్పించండి



రాయపర్తి : పదో తరగతి పూర్తి చేసిన పిల్లలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు సునీల్‌రెడ్డి, నవీన్‌కు మార్ కోరారు. అధ్యాపకులు సునీల్, నవీన్ స్థానిక ప్రభుత్వ జెడ్పీ హైస్కూల్ వద్ద, ఇంటిం టికీ తిరుగుతూ విద్యార్థులకు, తల్లిదం డ్రులకు బుధవారం అవగాహన కల్పిం చారు. ప్రైవేట్ కళాశాలలకు దీటుగా సౌకర్యా లున్నాయని చెప్పారు. నిష్ణాతులైన అధ్యాపకు లు తరగతులు బోధిస్తున్నారని తెలిపారు. అడ్మిషన్లు మొదలయ్యాయన్నారు. విద్యార్థుల పేర్లు నమోదు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల కమిటీ ఎన్నిక


యాకయ్య


చంద్రమౌళి

నర్సంపేట : చెన్నారావుపేట బీజేపీ మండల ఉపాధ్యక్షుడిగా కందాల చంద్రమౌళి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడి గా మెరుగు యాకయ్య నియమించారు. ఈ సందర్భంగా వారికి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్‌రెడ్డి బుధవారం నియా మక పత్రాలు అందజేశారు. అనంతరం చంద్ర మౌళి, యాకయ్య మాట్లాడార. మండలంలోని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

బంగారం చోరీ

పర్వతగిరి : మండల కేంద్రంలోని దుగ్యాల సురేందర్‌రావు నివాసంలో మంగళవారం రాత్రి దొంగలు సుమారు 13 తులాల బం గారం చోరీ చేశారు. ఆయన కుటుంబం హైద రాబాద్‌కు వెళ్లిన సమయంలో దొంగలు ఇంటి తాళాలు పగులగొట్టి బీరువాలో ఉన్న బం గారం ఎత్తుకెళ్లారు. సురేందర్‌రావు పోలీసు లకు బుధవారం ఫిర్యాదు చేయగా మాము నూరు ఏసీపీ తిరుపతి, స్థానిక సీఐ రాజగోపాల్ విచారణ చేపట్టారు.

బాధితుడికి సెల్‌ఫోన్ అప్పగింత

ఖానాపురం : మండలంలోని వేపచెట్టుతం డాకు చెందిన ఇస్లావత్ వసంత్‌కుమార్ పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను అతడికి ఎస్సై రఘుపతి పోలీస్‌స్టేషన్‌లో బుధవారం అప్పగించారు. వసంత్‌కుమార్ ఇటీవల సెల్ ఫోన్ పోగొట్టుకుని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో ఎస్సై రఘుపతి ఆధ్వ ర్యంలో విచారణ చేపట్టారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పర్యవేక్షించి మహబూబ్‌నగర్‌కు చెందిన వ్యక్తి వద్ద సెల్‌ఫోన్ ఉందనే సమాచారం సేకరించారు. ఈ క్రమంలో ఎస్సై రఘుపతి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో ట్రెయినీ ఎస్సై పవన్, సిబ్బంది పాల్గొన్నారు.

'అంగన్‌వాడీ' పోస్టుల భర్తీ ఎప్పుడో..?

- డివిజన్‌లో భారీ సంఖ్యలో ఖాళీ


గుంటూరుపల్లిలోని అంగన్‌వాడీ సెంటర్

నర్సంపేట రూరల్ : అంగన్‌వాడీ టీచర్ల, ఆయాల ఖాళీలను ఎప్పుడు భర్తీ చేస్తారో? అంటూ జనం అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంగన్‌వాడీ టీచర్, ఆయా పోస్టులు ఖాళీలు అవుతున్నా నియామకాలు చేపట్టడం లేదన్న విషయం తెలిసిందే. ప్రభుత్వాలు మారుతున్నాయి అంగన్‌వాడీ టీచర్, ఆయా పోస్టుల నియామకానికి అడుగులు పడడం లేదు. నర్సంపేట డివిజన్ పరిధిలోని ఆరు మండలాల్లో మొత్తం 345 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటిల్లో 13 టీచర్ పోస్టులు, 50 ఆయా పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. టీచర్ లేని కేంద్రాల్లో ఆయాలతో, ఆయాలు లేని చోట టీచర్లతో కాలం వెళ్లదీస్తు న్నారు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు, చిన్నారులకు పౌష్టి కాహారంతోపాటు అనేక సేవలు అందించడంలో లోపాలు చోటు చేసుకుంటున్న దుస్థితి నెలకొంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో అరకొర వసతులతోనూ ఇబ్బందులు తప్పడం లేదు. పలు అంగన్‌వాడీ కేం ద్రాలకు సరైన భవనాలు సైతం లేవు. దీనికితోడు టీచర్, ఆయా పోస్టులు భర్తీ చేయకపోవడంతో గర్భిణులకు, చిన్నారులకు, బాలింతలకు సేవలు అందడంలో అవాంతరాలు ఎదురవుతున్నట్లు తెలుస్తోంది. ఒక్కో టీచర్‌కు రెండు చొప్పున సెం టర్లు అప్పటించడంతో రెండు చోట్లా న్యాయం జర గడం లేదన్న వ్యాఖ్యలు వినవస్తున్నాయి. ప్రభు త్వం అంగన్‌వాడీ టీచర్ల ఉద్యోగ విరమణ వయస్సు 65 ఏళ్లుగా నిర్ణయించి ప్రయోజనాలు కల్పించడానికి నిర్ణయించిన క్రమంలో త్వరలో మరిన్ని పోస్టులు ఖాళీలు అయ్యే అవకాశం ఉంది. గతంలో ఆయా, టీచర్ పోస్టుల భర్తీ కోసం నోటిఫి కేషన్ సైతం జారీ చేశారు. దరఖాస్తులు తీసుకు న్నారు. అయినా నియామక ప్రక్రియ నిలిచిపోయిం ది. ఇకనైనా ప్రభుత్వం, సంబంధిత శాఖల ఉన్న తాధికారులు స్పందించి తక్షణమే ఖాళీగా ఉన్న అం గన్‌వాడీ టీచర్, ఆయా పోస్టులను భర్తీ చేయాలని డివిజన్ ప్రజలు కోరుతున్నారు. నర్సంపేట మండ లంలోని గురిజాల అంగన్‌వాడీ సెంటర్‌లో సుమారు ఏడేళ్లుగా ఆయా సెంటర్‌కు రాని దుస్థితి నెలకొంది. అనారోగ్యం కారణంగా గతంలో పని చేసిన ఆయా ఉద్యోగం మానేసినట్టు తెలిసింది. కాగా ఆ పోస్టు ఖాళీగా లేదు. ఆయా రాకపోవడం తో అంగన్‌వాడీ టీచరే చూసుకుంటున్నారు. వంట చేయడమూ టీచర్ విధుల్లో భాగమైంది. అయినా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదంటూ సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇకనైనా సదరు ఆయా పోస్టును భర్తీ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రభుత్వానికి నివేదించాం

డివిజన్‌లోని అంగన్‌వాడీ టీచర్, ఆయా పోస్టుల ఖాళీలపై ప్రభుత్వానికి నివేదించాం. ప్రభుత్వం, ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. భర్తీ కోసం గతంలో ఉన్నతాధికారులకు సమా చారం అందించాము. ప్రభుత్వ, ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు టీచర్, ఆయా పోస్టుల భర్తీ జరుగుతుంది.

\- మధురిమ, సీడీపీఓ

ఆయిల్‌పామ్ సాగు లాభదాయకం


దుగ్గొండి : అవగాహన కల్పిస్తున్న అధికారి జ్యోతి


సంగెం : మాట్లాడుతున్న అధికారి తిరుపతి

- ఉద్యాన శాఖ డివిజన్ అధికారి జ్యోతి

దుగ్గొండి : ఆయిల్‌పామ్ సాగు లాభదాయకమని ఉద్యాన శాఖ డివిజన్ అధికారి అల్లకొండ జ్యోతి తెలిపారు. మండలంలోని పానకల్‌లోని బుస్సారి బాబురావుకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో బుధ వారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మం డల రైతులను ఉద్దేశించి జ్యోతి మాట్లాడారు. ఆయి ల్‌పామ్‌లో అంతరపంటల సాగు, డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్, ప్రభుత్వం నుంచి రాయితీలు, తదిత రాలపై వివరించారు. మూడున్నరేళ్ల క్రితం పంట వేసిన రైతులు వచ్చే జూన్, జులై నెలల్లో తొలి దిగు బడి తీసుకోనున్నారని చెప్పారు. ప్రస్తుతం మార్కె ట్‌లో టన్నుకు రూ.21 వేల ధర పలుకుతోంద న్నారు. రైతులు పండించిన ఆయిల్‌పామ్ గెలలను మండలంలో పికప్ పాయింట్ ఏర్పాటు చేసి రామ్ చరణ్ ఆయిల్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఆయిల్‌పామ్ ఫీల్డ్ ఆఫీసర్ అనిల్, జైన్ డ్రిప్ కంపెనీ ప్రతినిధులు రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

గవిచర్లలో..

సంగెం : మండలంలోని గవిచర్లలో రైతు కడ్దూరి చంద్రయ్యకు చెందిన ఆయిల్‌పామ్ తోటలో ఏర్పాటు చేసిన సదస్సులో ఉద్యాన శాఖ వరంగల్ డివిజన్ అధికారి తిరుపతి మాట్లాడారు. రెండేళ్ల వయస్సున్న అయిల్‌పామ్ మొక్కల చుట్టూ జనుము విత్తనాలు నాటుకుని పూత దశలో భూమిలో కలిసేలా తొటం పెట్టాలని సూచించారు. ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులకు డ్రిప్ ఏర్పా టుకు 90, మొక్కల కొనుగోలులో 80 శాతం సబ్సిడీ ఇస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో అయిల్‌పామ్ ఫీల్డ్ ఆఫీసర్ అనిల్, గూడ సంపత్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు


సమావేశంలో మాట్లాడుతున్న దయాకర్‌రావు

రాయపర్తి : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని మాజీ మంత్రి, పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రబెల్లి దయాక ర్‌రావు కోరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యా లయంలో మండల అధ్యక్షుడు మూనావత్ నర్సిం హనాయక్ అధ్యక్షతన ముఖ్యనాయకులతో బుధ వారం నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో దయాకర్‌రావు మాట్లాడారు. శ్రేణులకు ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న తప్పుడు విధానాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని సూచిం చారు. అనంతరం ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన మం డలంలోని జయరాంతండా(కె)కు చెందిన లావుడ్య నరేశ్ బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమం లో ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి, మండల ఎన్నికల ఇన్‌చార్జ్ గుడిపూడి గోపాల్‌రావు, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, తదితరులు పాల్గొన్నారు.

పశువులకు 'గాలికుంటు' టీకాలు వేయించాలి



నర్సంపేట రూరల్ : రైతులు పశువులకు గాలికుం టు నిరోధక టీకాలు వేయించాలని జిల్లా పశు వైద్యాధికారి బాలకృష్ణ కోరారు. నర్సంపేటలోని ఏరియా పశు వైద్యశాల పరిధిలో గాలికుంటు నిరోధక టీకాల కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. 261 గేదెలు, 98 ఎద్దు లు, ఆవులకు టీకా వేసినట్టు తెలిపారు. టీకా కార్య క్రమాన్ని ప్రభుత్వం గతనెల 14న ప్రారంభించిం దని తెలిపారు. ప్రత్యేక క్యాంప్ నిర్వహించి టీకాలు వేశామన్నారు. కార్యక్రమంలో శాఖ సహాయక సం చాలకుడు డాక్టర్ బీఎస్.రెడ్డి, బానోజీపేట వైద్యా ధికారి వింధ్య, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర


నర్సంపేట : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రామానంద్

- పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్

నర్సంపేట : ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొను గోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ తెలిపారు. పట్టణం లోని 2వ వార్డు పరిధిలోని కమలాపురంలో శ్రీవెంక టేశ్వర రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో 2వ వార్డు ఇన్‌చార్జ్, మాజీ ఎంపీటీసీ ముత్తినేని వెంకన్న, మాజీ వైస్ ఎం పీపీ చింతల సాంబరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపా ధ్యక్షుడు పంబి వంశీకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి కాంపెల్లి విజేందర్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ పట్టణ అధ్య క్షుడు కంచు రవి, 9వ వార్డు అధ్యక్షుడు పిన్నింటి కిర ణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట మండలంలో..

చెన్నారావుపేట మండలంలోని పాత సొసైటీ కార్యా లయంలో, అక్కల్‌చెడ, కోనాపురం, ఉప్పరపల్లి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను ప్రత్యేక అధికారి బాలకృష్ణ పరిశీలించారు. వర్షాలు కురు స్తున్న నేపథ్యంలో కొనుగోళ్లను వేగవంతం చేయా లని నిర్వాహకులకు సూచించారు. రైతులు తేమ శాతాన్ని సరిచూసుకుని ధాన్యం తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో కేంద్రాల ఇన్‌చార్జ్‌లు సలీమ్, రాజు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

వాసవి మాత జయంతి ఉత్సవాలు


నర్సంపేట : హోమం నిర్వహిస్తున్న అర్చకులు


నెక్కొండ : వేడుకల్లో పాల్గొన్న భక్తులు, అర్చకులు

నర్సంపేట/నెక్కొండ : నర్సంపేటలోని వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయంలో, నెక్కొండలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో వాసవి కన్యకా పరమేశ్వరీ మాత జయంతి ఉత్సవాలు బుధవారం నిర్వహించారు. అమ్మవారికి పవిత్ర నది జలాలతో అష్టోత్తర గట గోక్షిర అభిషేకం, పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని అలంకరించి హోమం చేశారు. కార్యక్రమాల్లో అర్చ కులు గోపాల కృష్ణమూర్తి శర్మ, శ్రవణ్ శాస్త్రి, కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, అంచూరి కృష్ణమూర్తి నాగమల్ల కృష్ణమూర్తి, శింగిరికొండ మాధవశంకర్, వంగేటి గోవర్ధన్, వేముల రాజు, దొడ్డ విజయ్, నగేశ్, మారం రాము, నంగునూరి శివయ్య, గందె రాజు, తదితరులు పాల్గొన్నారు.

వార్షికోత్సవం



గీసుకొండ : గ్రేటర్ వరంగల్ గొర్రెకుంట ప్రగతి పారిశ్రామిక ప్రాంతంలో కొండా దంపతుల ఆశీస్సులతో ఏర్పాటైన ఓరుగల్లు లారీ ఓనర్స్ అసోసియేషన్ వార్షికోత్సవం బుధవారం జరిగింది. కులమతాలకు అతీతంగా లారీ ఓనర్స్ సంక్షేమం కోసం అసోసియేషన్ కృషి చేస్తుందని అధ్యక్షుడు గోరె మియా తెలిపారు. కార్యక్రమంలో అసోసియే షన్ ప్రధాన కార్యదర్శి వేముల శ్రీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ బరిశెట్టి నారాయణ, ఉపాధ్యక్షుడు ఠాకూర్ రాజేశ్ సింగ్, నాయకులు సోహెల్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. కాగా అసోసియేషన్ వైరివర్గం కార్యక్రమానికి దూరంగా ఉంది.

గ్రామస్తుల స్ఫూర్తి అభినందనీయం

- ఖమ్మం పీఠాధిపతి ప్రకాశ్ నగిలి


ధ్వజస్తంభాన్ని ఆవిష్కరిస్తున్న పీఠాధిపతి ప్రకాశ్

గీసుకొండ : మండలంలోని మనుగొండలోని క్రైస్తవ సమాజం ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తూనే ధర్మం, విలువల పరిరక్షణకు కృషి చేస్తున్న గ్రామ స్తుల స్ఫూర్తి అభినందనీయమని ఖమ్మం పీఠా ధిపతి ప్రకాశ్ నగిలి అన్నారు. మండలంలోని మను గొండలో ఏపీలోని గుంటూరు జిల్లా నుంచి వలస వచ్చి స్థిరపడి చర్చిని నిర్మించుకుని వందేళ్లు అవు తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ధ్వజ స్తంభాన్ని బుధవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్క రించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గ్రామంలో వందేళ్ల సంబురాన్ని నిర్వ హించడం, సొంత ఖర్చుతో ధ్వజ స్తంభం ఏర్పాటు చేయడం పట్ల కాంగ్రెస్ నాయకుడు, సామాజిక సేవకుడు అల్లం బాలకిశోర్‌రెడ్డి-స్వప్న దంపతు లను అభినందించారు. కార్యక్రమంలో వరంగల్ మేత్రాసన కార్యనిర్వాహకులు విజయ్‌పాల్‌రెడ్డి, స్థానిక విచారణ గురువు బాసాని చిన్నపురెడ్డి, నాయకులు వీరగోని రాజ్‌కుమార్, భరత్, గోపాల నవీన్‌రాజు, మర్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు తోడ్పాటు అందించడమే ధ్యేయం

- 'ఎస్‌ఆర్‌ఆర్' చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి


అనిల్‌కు సాయం అందిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి : కష్టాల్లో ఉన్న పేదలకు తోడ్పాటు అం దించడమే తన ధ్యేయమని ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండలానికి చెందిన పలువురికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన బుధ వారం ఆర్థికసాయం, సరుకులు అందించారు. తొలుత ఊకల్‌కు చెందిన కూరాకుల యాకయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి బియ్యం, ఆయిల్‌క్యాన్ ఇతర సరుకులు అందజే శారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న, పానీష్‌తండాకు చెందిన బానోతు కైక, జగన్నాధప ల్లిలో అడ్లూరి దేవేందర్, ధీకొండ రామ, గుగులోతు వెంకటేశ్‌లను పరామర్శించి రూ.3 వేల చొప్పున సాయం అందజేశారు. తదనంతరం కొండూరులో విద్యుదాఘాతానికి గురై విశ్రాంతి తీసుకుంటున్న జక్కుల అనిల్‌కు రూ.2500 సాయం అందజేశారు. కార్యక్రమాల్లో పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతాకుల రంగారెడ్డి, బీఆర్‌ఎస్ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోశ్ గౌడ్, నాయకులు బద్దం వేణుగోపాల్‌రెడ్డి, పరుపాటి రవీందర్‌రెడ్డి, లేతాకుల మధూకర్‌రెడ్డి, నాగపురి రాంబాబు, కృష్ణారెడ్డి, సదా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి



నర్సంపేట : పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశా లలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరంలో విశ్వ కవి రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి బుధవారం నిర్వహించారు. రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్రపటానికి ఎంఈఓ కొర్ర సారయ్య, తదితరులు నివాళులర్పిం చారు. అనంతరం ఎంఈఓ సారయ్య, లీడ్ ఫౌండే షన్ వ్యవస్థాపకుడు రవికుమార్ మాట్లాడారు. రవీంద్రనాథ్ ఠాగూర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, గోపాల్, శ్రీనివాస్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

- కార్మిక నాయకులు మల్లేశం, యువరాజు


నోటీసు అందజేస్తున్న మల్లేశం, నాయకులు

నర్సంపేట : ఈనెల 20న తలపెట్టిన సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు కోరారు. ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వ ర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గంధం నరేందర్, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజుకు బుధవారం సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం ఏఐఎఫ్‌టీయూ(న్యూ) రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేశం, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఐఎఫ్‌టీయూ డివిజన్ బాధ్యుడు రాజేందర్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు హన్మకొండ శ్రీధర్, హమాలీ సం ఘం రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మినారాయణ మాట్లాడారు. సుదీర్ఘ పోరాటాల ఫలితంగా సాధిం చుకున్న కార్మికుల హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందన్నారు. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా సవరించి కార్పొరేట్ శక్తు లకు లబ్ధి చేకూర్చుతూ కార్మికులకు తీరని అన్యాయం చేస్తోందని తెలిపారు. మే 20న అన్ని వ్యాపార, వాణిజ్య సంస్థలు బంద్ పాటించాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకు లు పాలడుగుల రమేశ్, గడ్డమీది బాలకృష్ణ, పెరు మాండ్ల రవి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వర్ధన్నపేట : మండలంలోని దమ్మన్నపేట, రామ వరం సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో నేడు (గురు వారం) ఉదయం 8.30 నుంచి 10.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగు తుందని ఆ శాఖ ఏఈ తరుణ్ బుధవారం ఓ ప్రక టనలో తెలిపారు. విద్యుత్ మరమ్మతుల నేపథ్యం లో సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కొనుగోలు కేంద్రాల్లో వసతులు కరువు

- ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి రమేశ్


దాన్యాన్ని పరిశీలిస్తున్న రమేశ్, నాయకులు

నర్సంపేట రూరల్ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతులు కరువ య్యాయని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్ అన్నారు. మండలంలోని ఇటుకాల పల్లిలోని కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆధ్వర్యం లోని బృందం బుధవారం సందర్శించింది. ఈ సం దర్భంగా ధాన్యం కొనుగోళ్లు, వసతులపై అధ్య యనం చేశారు. అనంతరం రమేశ్ మాట్లాడారు. ధాన్యాన్ని తూర్పార పట్టడానికి స్థలం లేక రోడ్డుపైనే ఆరబోసుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. గాలిదుమారం, అకాల వర్షాలతో రైతులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. రైతులకు గన్నీ బ్యాగులు ఇవ్వడంతోపాటు రైతులను మిల్లర్లు దోచుకోకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో నాయకులు కన్నం వెంకన్న, కుసుంభ బాబురావు, మహ్మద్ రాజా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం

ఆత్మకూరు : మండలంలోని నీరుకుళ్ల గ్రామంలో బుధవారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పానుగోటి ప్రభాకరాచారి మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అ ధ్యక్షుడు సలేంద్ర వినోద్ ఆచార్య, ఉపాధ్యక్షులు ఉప్పునూతల అన్నమాచారి, పానుగోటి సత్యనా రాయణ, కోటిలింగాచారి, శ్రీనివాస్, గురుసాయి, కోటి, రాజేశ్వర చారి, చరణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు

రాయపర్తి : మండల కేంద్రంలోని వినాయక హెచ్‌పీ పెట్రోల్ బంక్ యాజమాన్యంపై జిల్లా అదనపు కలె క్టర్ సంధ్యారాణికి ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు సంకినేని వెంకట్ బుధవారం ఫిర్యాదు చేశారు. ఈనెల 6న బంక్‌లో పెట్రోల్ పోయించుకున్న ద్విచక్ర వాహనాలు మొరాయించడంతో కల్తీ పెట్రోల్, డీజిల్ పోసినట్టు అనుమానం వ్యక్తం చేస్తూ వాహనదార్లు యాజమాన్యాన్ని, సిబ్బందిని నిలదీసినట్టు తెలిపారు. దీంతో పెట్రోల్ బంక్ యాజమాన్యం పెట్రోల్ పోయించుకున్న వారికి డబ్బులు వాపసు చేసి చేతులు దులుపుకుంద న్నారు. సంబంధిత శాఖల ఉన్నతాధికారులు స్పం దించి విచారణ చేపట్టి చట్టరీత్యా చర్యలు తీసు కోవాలని కోరారు.

ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

వర్ధన్నపేట : గురుకులాల్లో విద్యార్థులకు సొంత జిల్లాలో అడ్మిషన్లు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయిం చడం హర్షణీయమని ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్ అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి క్రాస్‌లోని ఎంజేపీ గురుకులం వద్ద విలేకరులతో బుధవారం ఆయన మాట్లాడారు. 5వ తరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థులు సుదూర ప్రాంతాల నుంచి రావాల్సి వస్తుండడంతో ఎదురౌతున్న ఇబ్బందులను సీఎం రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తాము దృష్టికి తీసుకెళ్లా మని, ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సత్యశారదకు వివరించామని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు సొంత జిల్లాలోనే ప్రవేశా లు కల్పించడం అభినందనీయమని చెప్పారు.

'ఓంకార్ జయంతి సభను జయప్రదం చేయాలి'


సంగెం: వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

వర్ధన్నపేట/సంగెం : ఈనెల 12న మచ్చాపూర్‌లోని మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ స్తూపం వద్ద తలపెట్టిన శత జయంతి సభను జయ ప్రదం చేయాలని ఎంసీపీఐ(యూ) వర్ధన్నపేట మండల సహాయ కార్యదర్శి ఉడుత గణేశ్, సంగెం మం డల కార్యదర్శి ఇస్మాయిల్ కోరారు. వర్ధన్నపేటలోని అంబేద్కర్ సెంటర్‌లో, సం గెం మండలంలోని కుంటపల్లిలో సభ వాల్‌పోస్టర్లను బుధవారం గణేశ్, ఇస్మా యిల్ ఆవిష్కరించి మాట్లాడారు. సభకు ప్రజలు, ప్రజాతంత్రవాదులు, మేథావు లు, కవులు, కళాకారులు, విద్యార్థులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమాల్లో నాయకులు అశోక్, భిక్షపతి, ఖాజా పాషా, రాజు, గోనె రాంచందర్, జక్కా అశోక్, సోమిడి రవి, రౌతు శ్రీనివాస్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.